


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 16, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు మరణ శాసనం



## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అక్షర విజేత, హైదరాబాద్:**

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్, హరీశ్‌రావులు తెలంగాణ మరణంశాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని తెలిపారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా నీటిని తీసుకుంటామన బీఆర్ఎస్ చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్ట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు ముందు కెసిఆర్, హరీశ్ రావులు మొకరిల్లి కృష్ణాజలాలలను ఎపికి అప్పగించారంటూ మండిపడ్డారు..

**కేసీఆర్‌కు క్షమాపణ చెబుతా..**

కృష్ణా జలాల విషయంలో నేడు సభకు వస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ మొహం చాటేశారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ రోజైతే సభకు వస్తారో.. ఆ రోజు తాను కృష్ణా జలాలపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ఆ చర్చలో తమ తప్పు ఏమైనా ఉందని నిరూపిస్తే.. నిండు అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులకు తాను క్షమాపణ చెబుతానని అన్నారు. కృష్ణ నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిందని ఆరోపించారు.

-మిగతా 2లో



# సస్పెన్షన్ ఎత్తివేయండి..

## స్పీకర్‌కు బిఆర్ఎస్ వినతి

**అక్షర విజేత, హైదరాబాద్:**

తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్ష్ ను ఎత్తివేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. అసెంబ్లీ సభ ప్రారంభమయ్యే మందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు , సుధీర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆయన ఛాంబర్‌కు వెళ్లి కలిశారు. అనంతరం తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై జగదీశ్ రెడ్డి ఏక వచనంతో ఎక్కడా మాట్లాడలేదని.. ఆయనపై సస్పెన్షన్ వేటు అక్రమం, అన్యాయమని సవివరంగా విన్నవించారు. సభా సంప్రదాయలను

-మిగతా 2లో

## ఏడుపాయల వన దుర్గాదేవిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్ అనుపమ చక్రవర్తి



వివరాలు 3లో..

# భద్రాద్రిలో 64 మంది మావోయిస్టులు లొంగుబాటు



**అక్షర విజేత, హైదరాబాద్:**

భద్రాద్రి జిల్లాలో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ రోహిత్ రాజు ఎదుట 64 మంది నక్సల్స్ సరెండర్ అయ్యారు. ఈ సందర్భంగా ఐజీ మీడియాతో మాట్లాడారు. 'పోలీసులకు, సీఆర్పీఎఫ్ అధికారులకు ఇవాళ ఓ మంచి రోజు. భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం శుభపరిణామం' అని ఆయన పేర్కొన్నారు.

-మిగతా 2లో




- ఏప్రిల్ నుంచి పంపిణీ ..
- రెండు క్యాటగిరీలుగా కార్డులు
- ఏప్రిల్ మొదటి వారం నుంచి పంపిణీ
- ఇప్పటికే కార్డుల తయారీకి టెండర్లు ఆహ్వానం
- క్యూఆర్ కోడ్‌లో కార్డులు
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఏటిఎం కార్డుల రూపంలో రేషన్ కార్డులు

**ఎడిటర్ డా॥.అనిల్ కుమార్**

ఉగాది తర్వాత ఏప్రిల్ మొదటి వారం నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉండొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రెండు కేటగిరీలుగా డివైడ్ చేసి కార్డులు పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కార్డుల జారీలో కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికీ (బీపీఎల్) కార్డులు, ఎగువన ఉన్న వారికి (ఏపీఎల్) కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు.

-మిగతా 2లో

# డోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం..!

**అక్షర విజేత,వాషింగ్టన్:**



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తన, మన అనే బేధాలు లేకుండా దేశాలపై సుంకాలు విధించడం, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళు తున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్, భూటాన్ సహా 41 దేశాలపై

-మిగతా 2లో




# ట్రైన్ హైజాక్.. 214 మంది సైనికులను చంపేశామన్న బీఎల్ఏ

**అక్షర విజేత, హైదరాబాద్:**

పాకిస్థాన్ జైళ్లలోని తమ నాయకులను విడిపించుకోవడానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఈ హైజాక్ తో పాకిస్థాన్ ఆర్మీ స్పందించి స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. మిలిటెంట్ల చెరలో ఉన్న ప్రయాణికులను విడిపించేందుకు బలగాలను

-మిగతా 2లో

# అవి భూదాన బోర్డు భూములే



**అక్షర విజేత, హైదరాబాద్:**

మహేశ్వరం మండలం నాగారంలోని 50 ఎకరాల భూమి భూదాన బోర్డుదేనని రాష్ట్ర సర్కార్ హైకోర్టుకు తెలిపింది. సర్వే నెం.181, 182లోని దాదాపు 50 ఎకరాల భూమిపై ఆ బోర్డు విచారణ పూర్తి చేసిన వివరాలు ఇచ్చేందుకు రెండు వారాల సమయం కావాలంటూ భూదాన్‌బోర్డు కాంపిటెంట్ అథారిటీ ఆఫీసర్ హోదాలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ కౌంటర్ పిటిషన్ వేశారు. సర్వే నెంబరు 182లో 10 ఎకరాలు ఖాదర్ ఉన్నీసాకు చెందినదంటూ నాటి కలెక్టర్

-మిగతా 2లో

# ట్రైన్ హైజాక్.. 214 మంది సైనికులను చంపేశామన్న బీఎల్‌ఏ

రంగంలోకి దింపింది. దాదాపు రెండు రోజుల పాటు జరిగిన రెస్క్యూ ఆపరేషన్ ముగిసిందని, 33 మంది మిలిటెంట్లను మట్టుబెట్టామని ప్రకటించింది. రైలులోని 21 మంది ప్రయాణికులతో పాటు నలుగురు సైనికులు చనిపోయారని పేర్కొంది. మిగతా ప్రయాణికులను క్షేమంగా తీసుకొచ్చామని ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే, ఈ ప్రకటనను బీఎల్‌ఏ ఖండించింది. ట్రైన్ హైజాక్ తర్వాత పాక్ ప్రభుత్వానికి 48 గంటల డెడ్ లైన్ విధించామని, ఆలోగా పాక్ జైళ్లలోని తమ వారిని విడుదల చేయకపోతే బందీలను చంపేస్తామని హెచ్చరించామని గుర్తుచేసింది. ప్రభుత్వం స్పందించకపోవడంతో డెడ్ లైన్ ముగియగానే తమ బందీలుగా ఉన్న 214 మంది పాక్ సైనికులను చంపేశామని వెల్లడించింది. పట్టాలను పేల్చివేసి జాఫర్ ఎక్స్ ప్రెస్ ను తమ కంట్రోల్ లోకి తీసుకున్నామని వివరించింది. ట్రైన్ లోని ప్రయాణికుల్లో పాక్ సోల్జర్లు కూడా ఉన్నారని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామని, హైజాక్ చేసిన చోటునుంచి వారిని దూరంగా తరలించామని పేర్కొంది. తమ హెచ్చరికలను పాక్ ప్రభుత్వం లెక్కచేయకపోవడంతో గత్యంతరం లేక వారందరినీ మట్టుబెట్టామని బీఎల్‌ఏ ప్రతినిధి మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.

# డోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం..!

ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 41 దేశాలకు చెందిన పౌరులు యూఎస్ లో అడుగు పెట్టకుండా ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నారని సమాచారం. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఫ్ఘనిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారట. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో తెలిపారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు సమాచారం. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం.

# సస్పెన్షన్ ఎత్తివేయండి..

కూడా ఎక్కడా ఉల్లంఘించలేదని తెలిపారు. వెంటనే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు.

**అసెంబ్లీలోనూ**

తమ పార్టీ సభ్యుడు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. మిమ్మల్ని అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు సభ ప్రారంభమైన తర్వాత మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక సందర్భంగా మీకు బీఆర్ఎస్ పూర్తి మద్దతును ప్రకటించిందని హరీశ్ చెప్పారు. స్పీకర్ పట్ల గౌరవంగా వ్యవహరించాలని తమకు తమ పార్టీ అధినేత కేసీఆర్ చెపుతుంటారని తెలిపారు. తమ సభ్యులందరికీ మీపై ఎంతో గౌరవం ఉందని చెప్పారు. తమ సభ్యుడు జగదీశ్ రెడ్డి మీ గురించి ఏకవచనంతో మాట్లాడలేదని చెప్పారు. సభలో ఉంటే జగదీశ్ రెడ్డి మాట్లాడేవారని కానీ సస్పెన్షన్ కారణంగా ఆయన సభకు రాలేకపోయారని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని కోరారు. సభలో జగదీశ్ రెడ్డికి మాట్లాడే అవకాశం కల్పించాలని విన్నవించారు.

# మద్యం ధరలకు రెక్కలు !

- సర్కార్‌కు చేరిన కమిటీ నివేదిక
- ఆదాయం పెంపుపై ప్రభుత్వం దృష్టి
- 15నుంచి 20శాతం పెరిగే చాన్స్



**అక్షర విజేత, హైదరాబాద్:**

మద్యం ధరల పెంపునకు సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రి రేవంత్ వద్దకు చేరింది. ప్రస్తుత ధరలకు అదనంగా మరో 15 శాతం మేర పెంపు ఉండొచ్చని తెలుస్తోంది. వీలైతే ఏప్రిల్ 1నుంచి కొత్త ధరలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, 6 నెలల క్రితం ఏర్పాటు చేసిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించి, అందులోని సిఫార్సులకు అనుగుణంగా ముందుకెళ్లాలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం.తెలంగాణలో చివరిసారి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం ధరలు పెంచారు. గడిచిన 4 ఏళ్లుగా ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల బీర్ ధరలను పెంచిన ప్రభుత్వం, మద్యం కంపెనీల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో వాటి ధరలపైనా ఆలోచన చేస్తోంది.హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల కమిటీని కమిటీ తాజాగా మద్యం ధరలను మరో 15నుంచి 20 శాతం పెంచాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. తెలంగాణలో అన్ని రకాల మద్యం ధరలు ఇతర పొరుగు రాష్ట్రాలకంటే తక్కువగా ఉన్నాయని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. కర్నాటక, తమిళనాడు, ఢిల్లి, ఏపీల్లో మద్యం ధరలు తెలంగాణ కంటే తక్కువగా ఉండటంతోనే అక్కడినుంచి ఎన్‌డీపీ రాష్ట్రంలోకి వస్తుందని తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదించింది.పెరగనున్న మద్యం ధరలతో ప్రజలపై రూ.2500 కోట్ల అదనపు భారం పడనుందని సమాచారం. 180 ఎంఎల్ చీప్ లిక్కర్ ధర రూ.110 ఉంది. దీనిపై మరో రూ.20 వరకు పెరిగే అవకాశముంది. దీంతో చీప్‌లిక్కర్ మొదలుకొని మీడియం, ప్రీమి యం, విదేశీ దిగుమతి మద్యం వరకు అన్ని రకాల బ్రాండ్ల మీద ధరలు పెంచటానికి ప్ర భుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. త్వరలోనే మద్యం ధరలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించవచ్చని తెలిసింది.

# ఎటిఎం కార్డుల రూపంలో రేషన్ కార్డులు

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టంచేశారు. ఇప్పటికే పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కలర్ కార్డులు, తెల్ల కార్డులు ఉన్న వారికి ట్రై కలర్ కార్డులు ఇస్తామన్నారు.

**క్యూ ఆర్ కోడ్ లో కార్డులు**

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. కొత్త కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులను అందించేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం టెండర్లను ఆహ్వానించగా.. 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల దాకా టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది. ఈ నెల 26న సాంకేతిక, ఆర్థిక బిడ్‌లను తెరిచి, అర్హత సాధించిన వారికి కార్డుల ముద్రణ బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం 56 పేజీలతో కూడిన రిక్వస్ట్ ఫర్ ప్రపోజల్‌ను (ఆర్‌ఎఫ్‌పీ) టెండర్ నోటీసుతోపాటు జత చేసింది.

**ఎటిఎం కార్డు తరహాలో..**

కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు గతంలో కంటే భిన్నంగా ఉండనున్నాయి. సైజు, కార్డుపై ముద్రించే వివరాల్లోనూ పౌరసరఫరాల శాఖ పలు మార్పులు చేసింది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం ఇచ్చిన టెండర్ నోటీసులో ఆ వివరాలను పేర్కొంది. కొత్త కార్డులపై కుటుంబ పెద్ద పేరు మినహా ఎవరి ఫొటోలనూ పెట్టడం లేదు. 760 మైక్రాన్స్ మందం, 85.4మి.మీ పొడవు, 54మి.మీ వెడల్పు ఉండే పీవీసీ కార్డుపై రేషన్ కార్డు వివరాలను పొందుపర్చనున్నారు. దీని ప్రకారం కొత్త రేషన్‌కార్డు ఏటీఎమ్ కార్డు సైజులో ఉండనుంది. కార్డుకు ఒకవైపు ప్రభుత్వ లోగో, కుటుంబ పెద్ద వివరాలు, హెూలోగ్రామ్, మరోవైపు కార్డుదారుడి పూర్తి చిరునామా, క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు.

**మొత్తం కోటి 20 లక్షల కార్డులు..**

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి




కోటి, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి 20లక్షల చొప్పున మొత్తం 1.20కోట్ల రేషన్ కార్డుల ముద్రణకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచింది. కార్డుల సరఫరా పూర్తయ్యే వరకు లేదా రెండేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. కొత్త కార్డుల ముద్రణకు అయ్యే ఖర్చును పూర్తిగా తామే చెల్లిస్తామని టెండరు నోటీసులో పౌరసరఫరాల శాఖ తెలిపింది. బోగస్, నకిలీ కార్డులకు చెక్ పెట్టేందుకే క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్టు తెలిసింది. క్యూఆర్ కోడ్‌తో ఇచ్చే కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలన్నా, తొలగించాలన్నా పెద్దగా ఇబ్బందేమీ ఉండదని, మార్పులు చేసిన వెంటనే కొత్త క్యూఆర్ కోడ్‌ను జనరేట్ చేసి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు అంటున్నాయి.

# అవి భూదాన బోర్డు భూములే

అమోరుకుమార్, డీఆర్‌వో జ్యోతి తేల్చడంపై వాళ్లపై చర్యలు తీసుకోవాలన్న ఫిర్యాదును ఖాతరు చేయలేదంటూ నవాబ్ ఫరూఖ్‌ఖాన్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి సమగ్ర నివేదిక ఇవ్వాలని గతంలో ఆదేశించారు. భూదాన్ బోర్డు భూములకు సంబంధించి సింగిల్ జడ్జి ఉత్తర్వులపై కొందరు లబ్ధిదారులు అప్పీల్ పిటిషన్ వేశారు. వీటిని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజరుపాల్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ తదుపరి విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

**యావజ్జీవ శిక్ష రద్దు**

ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 2014 ఫిబ్రవరి 20న కార్తీక్ హత్య కేసులో జిల్లా కోర్టు షంషేర్ ఖాన్‌కు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ కె సురేందర్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ సమర్పించిన వివరాలకు పొంతన లేదన్నారు. సాక్షుల వాంగ్మూలాలు సందేశాలను రేకెత్తిస్తున్నాయని చెప్పారు. పలు సందేహాస్పదంగా ఉన్నందున కింది కోర్టు విధించిన యావజ్జీవశిక్షను రద్దు చేస్తూ తీర్పు ప్రకటించారు.

**బంగారం విడుదలకు హైకోర్టు నిరాకరణ**


అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ 2011లో సీబీఐ కేసు దర్యాప్తులో భాగంగా గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమారుడు, కుమార్తెల బంగారాన్ని సీజ్ నుంచి విడుదలకు హైకోర్టు నిరాకరించింది. సుమారు 58 కిలోల బంగారు నగలు, బాండ్లు, క్యాష్ రిలీజ్ చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె బ్రాహ్మణి, కొడుకు కిరీటీరెడ్డి వేసిన పిటిషన్‌ను జస్టిస్ లక్ష్మణ్ కొట్టేస్తూ తీర్పు చెప్పారు. సీబీఐ కేసు విచారణలో ఉన్నందున జప్తు చేసిన వాటిని విడుదలకు ఉత్తర్వులు ఇవ్వలేమన్నారు.

**కేటీఆర్‌పై ఎన్నికల కేసు కొట్టివేత**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ఎం.గోపాల్‌లకు ఊరట లభించింది. ముషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాణసంచా కాల్చడంతోపాటు ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆనాటి ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు వాళ్లిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వీటిని కొట్టేయాలంటూ వాళ్లు వేసిన పిటిషన్లను అనుమతిస్తూ జస్టిస్ లక్ష్మన్ తీర్పు చెప్పారు.

**మేడిగడ్డ సందర్శనకు అనుమతి అవసరమా? : ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు**

మేడిగడ్డ బ్యారేజీని సందర్శించడానికి అనుమతులు అవసరమా? అని రాష్ట్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అనుమతి ఇవ్వాలంటే దానికి చెందిన నిబంధనలను తెలియజేయాలని ఆదేశించింది. అధికారిక రహస్యాల చట్టం కింద ఒక ప్రాంతాన్ని నిషేధిత జాబితాగా ప్రకటించాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సింటుందని గుర్తు చేసింది. మేడిగడ్డకు సంబంధించి కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను అందజేయాలంది. ఈ కేసులో నమోదు చేసిన 8 మంది సాక్షుల వాంగ్మూలాలను సమర్పించాలంది.



విచారణను 18కి వాయిదా వేసింది. మేడిగడ్డ సందర్శన సందర్భంగా అనుమతుల్లేకుండా డ్రోన్ వినియోగించారంటూ గత ఏడాది జులై 29న మహదేవపూర్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్కసుమన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. పిటిషనర్ లాయర్ వాదిస్తూ, కేసు నమోదు చేయడంలో జరిగిన జాప్యానికి కారణం చెప్పలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కేటీఆర్ ఇతర బీఆర్ఎస్ నేతలు సందర్శించారంటూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వలీషేక్ ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు అయ్యిందన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద నిషేధిత ప్రాంతంగా ప్రభుత్వం చెబుతోందనీ, ఇలా నిషేధిత జాబితా ప్రాంతమైతే కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వాల్సివుందన్నారు.. మేడిగడ్డ రిజర్వాయరులో తగినంత నీరు ఉన్నప్పటికీ విడుదల చేయకపోవడంపై కేటీఆర్ తదితరులు సందర్శించారనీ, ఇదేమీ నేరం కాదని చెప్పారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ మేడిగడ్డ జాతీయ భద్రతా అంశాల పరిధిలోకి వస్తుందనీ, దీనికి సంబంధించి కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. 8 మంది సాక్షుల వాంగ్మూలాలున్నాయని తెలిపారు. అక్కడ ఉన్న సిబ్బందిని నెట్టుకుంటూ, వారి విధులకు భంగం కలిగిస్తూ మేడిగడ్డను సందర్శించారన్నారు. అంతేగాకుండా అధికారిక రహస్యాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్‌తో చిత్రీకరించారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి కేంద్రం నోటిఫికేషన్ కాపీ అందుబాటులో లేకపోవడంతో నోటిఫికేషన్ కాపీతోపాటు సాక్షుల వాంగ్మూలాలను పిటిషనర్ తరపు న్యాయవాదికి, కోర్టుకు సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేశారు.

బీపీ ఆచార్య ప్రాసిక్యూషన్‌కు అనుమతి వివరాలివ్వండి : ఈడీకి హైకోర్టు ఆదేశం

జగన్ కేసుల్లో భాగంగా లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు భూకేటాయింపులకు సంబంధించి నమోదు చేసిన కేసులో అప్పటి ఐఏఎస్ అధికారి, ఏపీఐఐసీ వైస్‌చైర్మెన్, ఎండీ బి.పి.ఆచార్య ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరుకు సంబంధించిన వివరాలు అందజేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని హైకోర్టు ఆదేశించింది. హెటిరో కేసులో బి.పి.ఆచార్యకు, ఇండియా సిమెంట్స్ కేసులో ఆదిత్యనాథ్‌దాస్‌కు అనుమతులు ఉన్నాయో లేవో చెప్పాలంది. విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది. లేపాక్షి వ్యవహారంలో ఈడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ బీపీ ఆచార్య వేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 197 కింద ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరంటూ ఇండియా సిమెంట్స్‌లో మాజీ ఐఏఎస్ ఆదిత్యనాథ్‌దాస్‌పై కేసును ఇదే హైకోర్టు కొట్టేసిందని పిటిషనర్ న్యాయవాది చెప్పారు. దీనిని సుప్రీం కోర్టు ఆమోదించిందన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, సుప్రీం కోర్టు ఉత్తర్వుల అనంతరం ఈ కేసుల్లో అనుమతులు మంజూరయ్యాయో లేదో చెప్పాలంది. విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది. జగన్ అక్రమాస్తుల వ్యవహారంలో ఇందూ టెక్ జోన్ కేసులో సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ బి.పి.ఆచార్య దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈనెల 25వ తేదీకి వాయిదా వేసింది.

డీసీఎంఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిల నియామకం వివక్షాపూరితం

జీవో 75 అమలును నిలిపివేత

డీసీఎంఎస్‌ల (జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు) పాలక వర్గాల పదవీ కాలం గడువు ముగియడంతో ఆ స్థానంలో పర్సన్ ఇన్ ఛార్జిల నియామకం చేపడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివక్షాపూరితమని బుధవారం హైకోర్టు పేర్కొంది. పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 75 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న డైరెక్టర్లనే పర్సన్ ఇన్‌ఛార్జిలుగా కొనసాగించాలని ఆదేశించింది. డీసీఎంఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలుగా అదనపు కలెక్టర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఫిబ్రవరి 14న జారీ చేసిన జీవో 75, అదనపు కలెక్టర్లను ఇన్‌ఛార్జిలుగా నియమిస్తూ సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఖమ్మం మినహా మిగిలిన 8 జిల్లాల డీసీఎంఎస్ డైరెక్టర్లు హైకోర్టులో వేర్వేరుగా 8 పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.శరత్ విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఎన్.హేమేంద్రనాథ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ పిటిషనర్లు డీసీఎంఎస్ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారన్నారు. ఇందులో కొందరు అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారని తెలిపారు. డీసీఎంఎస్ డైరెక్టర్ల ఎంపిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)ల ఆధారంగా ఉంటుందని, డీసీఎంఎస్‌లో 6 డైరెక్టర్ పోస్టులు పీఏసీఎస్‌ల ప్రతినిధులకు కేటాయిస్తారన్నారు. అయితే డీసీఎంఎస్ డైరెక్టర్ల పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుందని తెలిపారు. చట్టప్రకారం మేనేజింగ్ కమిటీ పదవీ కాలం ముగియకముందే ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత సహకార శాఖ ఎన్నికల సంఘంపై ఉందన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ల పదవీ కాలం ముగుస్తుండగా ఎన్నికలు నిర్వహించడానికి బదులు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఫిబ్రవరి 14న జీవో 75 జారీ చేసిందన్నారు. డీసీసీబీ, పీఏసీఎస్, టీజీసీఏబీల పదవీ కాలం ముగిసినప్పటికీ అదే రోజు ముగిసినప్పటికీ డైరెక్టర్లనే పర్సన్ ఇన్‌ఛార్జిలుగా నియమిస్తూ ప్రభుత్వం జీవో 74 జారీ చేసిందని, అయితే డీసీఎంఎస్‌లకు మాత్రం అదనపు కలెక్టర్లను పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమించడం వివక్షాపూరితమన్నారు. ప్రభుత్వ న్యాయవాది బి.మోహనారెడ్డి వాదనలు వినిపిస్తూ డీసీఎంఎస్‌ల పదవీ కాలం ముగియడంతో సహకార శాఖ రాసిన లేఖ ఆధారంగా పర్సన్ ఇన్‌ఛార్జిలను ప్రభుత్వం నియమించిందన్నారు. ఇలా నియమించే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. డీసీసీబీలతో పోల్చడం సరికాదని, అది బ్యాంకింగ్ నియంత్రణ చట్టం కింద పనిచేస్తుందన్నారు. పీఏసీఎస్‌ల పునర్‌వ్యవస్థీకరణ చేయాల్సిన నేపథ్యంలో డీసీఎంఎస్‌లకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యంకావడంలేదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ప్రభుత్వ నిర్ణయం వివక్షాపూరితమైనదని పేర్కొన్నారు. పీఏసీఎస్, డీసీసీబీలు, డీసీఎంఎస్, టీజీసీఏబీల పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగిసిందని, ఫిబ్రవరి 2న సహకార శాఖ కమిషనర్ రాసిన లేఖ ఆధారంగా ప్రభుత్వం ఫిబ్రవరి 14న రెండు జీవోలను జారీ చేసిందన్నారు. పీఏసీఎస్, డీసీసీబీ, టీజీసీఏబీలకు కొనసాగుతున్న పాలకవర్గం కమిటీనే పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీగా నియమిస్తూ జీవో 74 జారీ చేయగా, డీసీఎంఎస్‌లకు మాత్రం అదనపు కలెక్టర్‌ను పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ జీవో 75 జారీ చేసిందన్నారు. రెండు జీవోలు ఒకే లేఖ ఆధారంగా జారీ అయినప్పటికీ డీసీఎంఎస్‌ల విషయంలో భిన్నమైన నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి కారణాలను పేర్కొనకపోవడం సరికాదన్నారు. ప్రాథమిక ఆధారాలు పరిశీలిస్తే డీసీఎంఎస్‌ల పట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ జారీ చేసిన జీవో 75 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. పీఏసీఎస్, డీసీసీబీల వలె డీసీఎంఎస్ పాత డైరెక్టర్లనే పర్సన్ ఇన్‌ఛార్జిలుగా కొనసాగించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు.

కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ రాజశేఖర్‌కు హైకోర్టు బెయిలు

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో 13వ నిందితుడైన డాక్టర్ పెరుమాళ్ల రాజశేఖర్‌కు బుధవారం హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. రూ.25 వేల వ్యక్తిగత హామీతోపాటు అంతే మొత్తానిక మరో రెండు పూచీకత్తులు సమర్పించాలని, ప్రతి నెలా 11వ తేదీ సంబంధిత పోలీసు స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది. అభియోగ పత్రం దాఖలు చేసేదాకా లేదంటే మూడు నెలలపాటు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని సాక్షులను ప్రభావితం చేయడానికి, సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నించరాదని షరతులు విధించించింది. హైదరాబాద్ సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలో అనుమతి లేకుండా తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి రూ.55 లక్షలు చెల్లించి కిడ్నీలు తీసుకున్నారంటూ నమోదైన కేసులో నిందితుడైన డాక్టర్ పెరుమాళ్ల రాజశేఖర్ దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టి ఈమేరకు ఉత్తర్వులు వెలువరించారు.

# బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు మరణ శాసనం

2022లో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని పచభక్ష పరమాన్నాలు పెట్టారని అన్నారు. రాయలసీమలో ఇవాళ పోతిరెడ్డిపాడు, మాల్యాల, ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట ఇరిగేష్ నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా రోజుకు 10 టీఎంసీ నీరు ఆంధ్రాకు అక్రమంగా వెళ్తోన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 60 రోజుల్లో 600 టీఎంసీల కృష్ణా జలాలు పోతే.. మనకు ఏం మిగుతాయని అన్నారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ రూ.57.84 లక్షల జీతం తీసుకున్నారని.. ఇప్పటి వరకు ఆయన కేవలం రెండు సార్లే అసెంబ్లీకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారని సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

వాస్తవాలపైనే ప్రభుత్వం

అబద్ధాల ప్రాతిపదిక కాదు.. వాస్తవాల మీద తాము ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పాటించ లేదని అన్నారు. మహిళా గవర్నర్‌గా తమిళిసౌ సౌందరరాజన్‌ను బీఆర్ఎస్ సర్కార్ అవమానించి విషయం నిజం కాదా అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం గాంధీ భవన్ కార్యకర్త ప్రసంగంలా ఉందంటూ.. కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని కామెంట్ చేశారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు తాము మేనిఫెస్టో ఇచ్చామని.. అందులో చెప్పినవే అమలు చేస్తూ వన్నామని అన్నారు.

మంత్రివర్గం ఆమోదించిన నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని.. తమ ప్రభుత్వం విధానాన్ని గవర్నర్ సభలో చెప్పారని పేర్కొన్నారు . అవగాహన లేనివాళ్లు పదేళ్లు మంత్రులుగా చేసినం అని చెప్పుకోవడానికి అనర్హులని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గుండు సున్నా రావడం పక్కా అని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ వాళ్లకు గవర్నర్ అన్నా.. మహిళలు అన్నా గౌరవం లేదని ఆరోపించారు. ప్రజా శ్రేయస్సు కోసం విపక్షాలు సూచనలు చేస్తే తప్పక స్వీకరిస్తామని అన్నారు. రాష్ట్రంలో అప్పుల కారణంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని అన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని పేర్కొన్నారు. భూమి లేని



రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీమ భరోసా పేరుతో ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.

సన్న వడ్లకు రూ 500 బోనస్

సన్న వడ్లకు రూ.500 బోనస్సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. గతంతో కేసీఆర్ వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే రైతులను వరి పండించాలని కోరామన అన్నారు. పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనగోలు చేస్తామంటూ రైతన్నలకు భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అని చెప్పుకున్నారని.. కానీ కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా.. రికార్డ్ స్థాయిలో ధాన్యం పడిందని అన్నారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

గోలీలు ఆడేందుకు ఢిల్లీ వెళ్లడంలా

30సార్లు కాదు 300సార్లు ఢిల్లీ వెళతానని తేల్చి చెప్పారు రేవంత్ రెడ్డి.. తానేమీ హస్తినకు గోలీలు ఆడేందుకు వెళ్లడం లేదన్నారు. తెలంగాణ హక్కుల కోసం, రావాలసిన నిధుల కోసం కేంద్రంతో మాట్లాడేందుకే వెళుతున్నానని పేర్కొన్నారు.. దేశ ప్రధానిని బడే బాయ్ అంటే తప్పేంటని బిఆర్ఎస్ ను ప్రశ్నించారు.. కేంద్రంతో ఎంత సఖ్యతగా ఉంటున్నా అక్కడి నుంచి ఎటువంటి అనుకూల స్పందన రావడం లేదన్నారు.. తెలంగాణపై వివక్షత ఇప్పటికీ కొనసాగుతుందని అన్నారు రేవంత్ ..

## నేడు శ్రీనివాస రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అక్షరవిజేత,పాపన్నపేట**




శ్రీనివాస రెసిడెన్షియల్ స్కూల్ 1999-2000 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మెదక్ పట్టణంలోని హ్యాప్పీ మూమెంట్స్ బాంకెట్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, జైగురు మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస హై స్కూల్ నాగేందర్, సంతోష్, భిక్షపతి, ఫసియోద్దీన్, పూర్వ విద్యార్థులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. 1999-2000 పదవతరగతి విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## విజయ డైరీ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పాల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏజెంట్లు.




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట మండలంలోని విజయ పాలకేంద్రం వారు గ్రామీణ ప్రాంతాలలోని ఏజెంట్లకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేట లోని విజయ మిల్క్ పాలకేంద్రం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడుతూ ఇతర మండలాలలో విజయ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు చెల్లించారని.. పెద్ద శంకరంపేట మండలంలోని ఏజెంట్లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ విషయమై విజయ మిల్క్ జిల్లా అధికారికి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే పెద్ద శంకరంపేట మండల విజయ డైరీ మిల్క్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఏజెంట్లు కోరుచున్నారు.లేనియెడల రైతులతో వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విజయ మిల్క్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గాదేవిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్ అనుపమ చక్రవర్తి





**అక్షరవిజేత,పాపన్నపేట**

ఏడుపాయల శ్రీ వనదుర్గాభవానీ అమ్మవారిని పాట్నా హైకోర్టు జస్టిస్ అనుపమ చక్రవర్తి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం హైకోర్టు జస్టిస్ అనుపమ చక్రవర్తి తో పాటు జిల్లా న్యాయమూర్తులు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్, ఆర్డీఓ రమాదేవి, ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి కి ఘన స్వాగతం పలికారు. అలయ రాజగోపురం ద్వారం ద్వారా గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి న్యాయమూర్తి కుటుంబ

సభ్యులతో చేరుకొని, వనదుర్గాదేవి అమ్మవారి ఆలయ గర్భాలయంలో మూలవిరాట్ వన దుర్గామాతకు కుంకుమార్చన, వివిధ విశేష పూజలును నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ఈఓ చంద్రశేఖర్ అమ్మవారి ప్రసాదాలను న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి కి అందజేశారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో హైకోర్టు జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులకు, జిల్లా న్యాయమూర్తులకు శాలువాలు కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని అందజేసి ఆశీర్వదించారు.పాట్నా హైకోర్టు జస్టిస్ వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్, ఆర్డీఓ రమాదేవి,

పాపన్నపేట, కొల్చారం యస్ఐ లు,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ,అర్చకులు శంకర్ శర్మ,పార్థీవ శర్మ,రాజశేఖర్,మురళీధర్ చారీ,

పవన్ శర్మ,రాము, రాజేశ్,ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దిమ్మదుర్తిలో లక్ష్మి నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం




**అక్షరావిజేత మామడ:**

మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో శనివారం లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమం, తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం రత్నాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు వీడీసీ అధ్యక్షుడు పొన్నం సురేందర్ గౌడ్ తెలిపారు. ఇందులో గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు పెద్దులు, రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల కోనాపూర్ విద్యార్థులకు కృత్రిమ మేధ బోధన

**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్పల్లి మండలం కోనాపురం ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యం పెంపొందించేందుకు కృత్రిమ మేధా బోధనను శనివారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.యచ్. రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పడుతుందని అన్నారు.




మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు ఆశించిన స్థాయిలో అభ్యసన సామర్థ్యాలను సాధించడంతోపాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సులభంగా నేర్చుకోవడానికి ఈ భోదన తో ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీ తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ మహేందర్ కుటుంబానికి రూ.70వేలు ఆర్థిక సహాయం అందించిన మిత్రులు

**అక్షరవిజేత,పాపన్నపేట**



మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పాపన్నపేట మండలం నాగసానిపల్లి తలారి మహేందర్ ఇటీవల గుండెపోటు తో మరణించడంతో ఆ కుటుంబానికి మిత్రబృందం శనివారం రూ.70 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్ మిత్రులు శ్రీకాంత్, శ్యామ్,అనిల్, రాకేష్,విట్టల్, భరత్,అర్జున్,నవీన్,వినీత్,అరుణ్ ఫరీద్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు పోడియం బహూకరణ



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం లోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు వై చిన్న బ్రహ్మయ్య పాఠశాలకు వారి అమ్మ మహాలక్ష్మి గారి జ్ఞాపకార్థం, పాఠశాలకు రూ 12550/- విలువ గల పోడియంను బహుకరణ చేయడం జరిగింది.విద్యాధికారి వెంకటరాములు మాట్లాడుతూ పాఠశాలలోని వివిధ కార్యక్రమాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని బహుకారణ చేసిన చిన్న బ్రహ్మయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి వెంకటరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు,అమ్మ ఆదర్శ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నుల అందజేత



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు మొదలవుతున్న సందర్భంగా వారికి ఉచితంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులను చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతగా వ్రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, మవూరపు రాములు, మేడి శంభయ్య,కోలపురి శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎంపిటిసి నిధులతో బాడీ ఫ్రీజర్ అందజేత



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ ఎంపీటీసీ నిధులు రూ. లక్ష కేటాయించి కొనుగోలు చేసిన బాడీ ఫ్రిజర్ ను గ్రామ పంచాయతికి అందించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలోని కాట్నపల్లి, మల్లన్న పల్లి, సాంబయ్య పల్లి, కోనేరు పల్లి గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. నాలుగు గ్రామాల ప్రజల తరుపున ఎంపీటీసీ కట్టెకోల తారా లక్ష్మణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, బీజేపీ గన్ను నరసింహ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, చుప్ప చంద్రయ్య, గన్ను దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ నుంచి బాలిక మిస్సింగ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఓ బాలిక అదృశ్యమైంది. గురువారం సాయంత్రం మహేంధర్ సింగ్ తన భార్య నలుగురు పిల్లలతో సహా బాన్సువాడ నుంచి కుటుంబ సభ్యులతో కలిసి రైల్వే స్టేషన్ కు వచ్చారు. కొంత సేపటి తర్వాత తన 4 సంవత్సరాల కూతరు కనిపించకపోవడంతో చుట్టు ప్రక్కల వెతికినా కనిపించకుండాపోయింది. బాలిక తండ్రి మహేంధర్ సింగ్ రైల్వే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులకు లేదా 1వ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని నిజామాబాద్ రైల్వే పోలీసులు కోరారు.

# సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి

అక్షర విజేత, మోర్తాడ్ :




గత గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశం లో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏకవచనంతో సభ నీ సొంతం కాదు అంటూ మాట్లాడి గౌరవ స్పీకర్ స్థానాన్ని ఆగౌరపరిచిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ ప్రభుత్వాన్నిడిమండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగదీష్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీలో ఉందని కాబట్టి తక్షణమే శాసనస సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. బహుజనుడు స్పీకర్ స్థానంలో ఉండడాన్నిబిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మొదటి నుంచి బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకులు కేసీఆర్ కేటీఆర్ లేనని బహుజనులంటే అంటే ఇంత అసహనమా ఎందుకింత అహంకారం బడుగు బలహీన వర్గాలు లేకుండానే మీరు ఎమ్మెల్యే గెలిచారా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగదీశ్ రెడ్డికి శాసన సభను స్పీకర్ స్థానానికి గౌరవించాలని తెలియదా ఒక దళితుడు స్పీకర్ స్థానాల్లో కూర్చోవడం టిఆర్ఎస్ పార్టీకి ఇష్టం లేదని అన్నారు 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకుడిగా ఉన్న దళితుడైన బట్టి విక్రమార్కుని కూడా ఇలానే అవమానపరిచారు ప్రతిపక్ష పాత్ర లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిడిపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో కలుపుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చేసిన గనుడు కేసీఆర్ కాదా అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి కులగనమ చేపెడితే కనీసం సర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేని వీళ్ళు. దళిత బహుజన వ్యతిరేకులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు42శాతం రిజర్వేషన్స్ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుంటే దాన్ని కూడా హేళన చేసే విధంగా మాట్లాడారని ఆయన ఆరోపించారు దీనిని బట్టి చూస్తే దొరల పార్టీ బహుజనుల పట్ల దళితుల పట్ల వారి వైఖరి వారి ఆలోచన ఏవిధంగా ఉందో తెలిసిపోయింది అన్నారు దళితులను బడుగు బలహీనర్గాలను పట్ల మీ వైకిరిని మార్చుకోక పోతే కెసిఆర్ ను సమాజం క్షమించదని అన్నారు ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు సుంకేట రవి కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య నిమ్మ రాజేంద్రప్రసాద్ కిషాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ గణేష్ గౌడ్ గంగాధర్ సుంకేటి శ్రీనివాస్ అజరుద్దీన్ నరసయ్య శ్రీను నాగరాజు రంజిత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ను శనివారంరోజు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మండల విద్యాధికారి మాధవరెడ్డి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ లు పాల్గొన్నారు.విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల పరికరాలను సాంకేతిక పరిజ్ఞానం, ఐటీ రంగం సాకేత్రిక దిగ్గజ సంస్థ. మైక్రో స్వాట్ గూగుల్ అమెజాన్ ఆవ్ నమూనాలు కల్లకు కట్టి నట్లు చూపించడం జరిగింది.మాన భారత పర్లమెంట్ నముని లోక్ సభ రాజ సభ నమూనాలు, పట్టణ ప్రాంతాలలోని జీవన శైలి, గణిత శాస్త్ర పరిభాషాలోని చతుర్విద ప్రక్రియలు ( కుడిక గుణంకలు ) పృజనాత్మకంగా ప్రదర్శణ,ఫైన్స్ పరిజ్ఞానానికి సంబందించిన హైడ్రో పవర్ ప్లాంట్ నీటితో విద్యుత్ ఉత్పత్తి చేసే నమునాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ కవిత, పలువురుని శాలువా తో సన్మానించి మెమొంటో అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతు విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

అటువంటి ప్రాథమిక వనరులను ఉపయోగించడం ద్వారా జీవితంలోని ప్రతి అంశాన్ని తాకడం ద్వారా మరియు పాఠశాల విద్యార్థులు ఇంత గొప్ప ప్రతిభను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల పరికరాలు బాగా చేశారని విద్యార్థులను అభినందించారు.అనంతరం మండల విద్యాధికారి మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ ప్రతిభను సమాజానికి చూయించి చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు తయారుచేసిన పరికరాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

అంతకు ముందు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. విద్యార్థులను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ దోదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించి వారిలోని ప్రతిభను బయటకు తీసేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వర్ క్స్ మోడల్స్ను ప్రాజెక్టులను విద్యార్థులు బాగా చేశారని ఆయన అన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి అభ్యాసాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడం మరియు వారి పిల్లల విద్యా పురోగతిని అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రులను నిమగ్నం చేయడంతోనే ఈ సమావేశం లక్ష్యం సైన్స్ ఎగ్జిబిషన్ అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జగదేవ్పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కవితా శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ ఏక్బాల్ ,తాజా మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,దాచారం కనకయ్య,కొంపల్లి మహేష్, సయ్యద్ మునీర్,ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి,విద్యార్థుని విద్యార్థులు,తండ్రి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రసాయన వ్యర్థల ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోండి

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ముందు బాచుపల్లి వాసులు నిరసన






అక్షర విజేత, దుండిగల్ :-

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ బాచుపల్లి పరిసర ప్రాంత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తో కలిసి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో సనత్ నగర్ లో వున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దగ్గర నిరసన వ్యక్తం చేసారు. పొల్యూషన్ బోర్డు సీఈఈ రఘు కలిశారు.ఈ మధ్య కాలంలో విచ్చలవిడిగా విడుదల చేస్తున్న రసాయన వ్యర్థల విషయంలో ఫ్యాక్టరీ లపై ఫిర్యాదు చేసాము.సీఈఈ రఘు సానుకూలంగా స్పందిస్తూ - బాచుపల్లి లో ఈ మధ్య మనం చేసిన ధర్నా, రాస్తారోకో తరువాత బోర్డు లో జరిగిన పరిణామాలను చెప్పుకొచ్చారు.అందులో ముఖ్యంగా వారు ప్రతిరోజు వివిధ ఫ్యాక్టరీలు తనిఖీ చేస్తున్నామని ట్రీట్మెంట్ ఎక్విప్మెంట్ కొన్ని మెయింటినెన్స్ లోపాలు గుర్తించామని వాటిని ఆధునికరణ చేయటానికి నోటీసులు అందించాము అని తెలియజేశారు అలాగే విజిలెన్స్ టీం ను సాయంత్రం నాలుగు గంటల నుంచే రౌండ్స్ వేయుటకు ఏర్పాటు చేస్తాము అని తెలిపారు అలాగే ప్రతిరోజు విజిలెన్స్ టీం కాలనీ రెసిడెన్స్ ని కలిసి కంప్లైంట్స్ తీసుకోవటం జరుగుతుం దన్నారు. మరి ముఖ్యంగా మనం చేసిన ఫిర్యాదు వలన “ఎయిర్ క్వాలిటీ మెసెర్మెంట్ సిస్టం” రెండు మిషన్లు బాచుపల్లి లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. అందులో ఒకటి హిల్ కౌంటీ రెండవద ప్రణీత్ లీఫ్ లో ఏర్పాటు చేయన్నానారు ఈ కారిక్రమం లో కాలనీ వాసులు పాలుకొన్నారు.

# కోలాటం ఆటపాటలతో భద్రాద్రిరామయ్య గోటి
# తలంబ్రాల శోభాయాత్ర





అక్షర విజేత, గణపురం

గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల శోభయాత్ర అంగరంగ వైభవంగా గ్రామ నలువీధులలో విజయవంతంగా జరిగింది. 41 రోజులుగా గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా దీక్ష లాగా ఒక యజ్ఞముల పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొని కోలాట ఆటపాటలతో పిల్లలు పెద్దలు అందరూ ఐకమత్యంగా గోటి తలంబ్రాలు శోభయాత్ర చేయడం జరిగింది. ఈ గోటి తలంబ్రాల కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలు జయశంకర్ జిల్లా మిల్లు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోరి రవి ములుగు జిల్లా రైస్ మిల్లర్ ఆరే సమ్మయ్య, అక్కపెల్లి రామకృష్ణ, మంతుర్తి భద్రయ్య,దూడ సతీష్, చేయూతనిచ్చి సహాయ సహకారాలు అందించారని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్

అక్షర విజేత గరిడేపల్లి



గరిడేపల్లి తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం ఆయన విలేకరుల మాట్లాడుతూ తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కావాలని 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాపురుషుని పేరు మారుస్తూ అసెంబ్లీలో సవరణ చేసి బిల్లు పెట్టడంపై ప్రభుత్వం పునాలోసించాలని ఆయన కోరారు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి బిల్లు ఆమోదమును ఉపసంహరించుకోవాలని కోరారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం అహింసా అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహానీయుడని, ఆర్యవైశ్య సంఘాలతో చర్చలు జరిపి యధావిధిగా తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు ఉండే విధంగా కృషి చేయాలని కోరారు.

## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్‌కు జాతీయ సాహిత్య రత్న అవార్డు హీరో సుమన్ చేతుల మీదుగా ప్రధానం




అక్షర విజేత,చొప్పదండి:

శుక్రవారం రవీంద్ర భారతి హైదరాబాదులో తార అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఆధ్వర్యంలో వకులభరణం కృష్ణ మోహన్ రావు బీసీ కమిషన్ చైర్మన్ అధ్యక్షతన తారా అకాడమీ హైదరాబాద్ వారు పసుల రవికుమార్ చేస్తున్న సాహిత్య సేవలను సామాజిక సేవలను గుర్తించి ఆహ్వానించి సాహిత్య రత్న జాతీయ ఉగాది పురస్కారం అవార్డు 2025 సంవత్సరం ఉగాది పండుగకు ముందు ప్రముఖ సినిమా హీరో సుమన్ తల్వార్ చేతుల మీదగా కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ముఖ్య అతిథులు ప్రణయ్ కుమార్ సినిమా పాటల రచయిత గాయకులు గంటాడి కృష్ణ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ వెంకటరమణ మల్కాజ్గిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ సమక్షంలో కరీంనగర్ పట్టణం కు చెందిన వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కవి రచయిత లఘు చిత్రాల రైటర్ నటుడు దర్శకుడు నిర్మాత పసుల రవికుమార్ కు సాహిత్య రత్న జాతీయ అవార్డు అందించి శాలువతో సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు ఈ సన్మానం నాకు మరింత బాధ్యత పెంచింది తార అకాడమీ అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరావు యూట్యూబ్ నటుడు పాల్గొన్నారు.

# గ్రూప్3 స్టేట్ టాపర్ కె.అర్జున్ రెడ్డికి
# పాపన్నపేట ప్రెస్ క్లబ్ ఘన సన్మానం

### అర్జున్‌కు- తల్లిదండ్రులుకు పలువురి ప్రత్యేక అభినందనలు





అక్షరవిజేత,పాపన్నపేట

గ్రూప్ 3 స్టేట్ టాపర్ గా నిలిచిన కుకునూర్ అర్జున్ రెడ్డి ని పాపన్నపేట ప్రెస్ క్లబ్ ఘనంగా సన్మానించారు. శనివారం పాపన్నపేట మంజీర గార్డెన్ లో అర్జున్ రెడ్డికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మితులు, పాపన్నపేట ఆత్మీయులు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన పాపన్నపేట కుకునూరి శోభ- నరేందర్ రెడ్డి(గ్రంధాలయ లైబ్రరీయన్) ల తనయుడు అర్జున్ రెడ్డి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో 18 వ ర్యాంక్, గ్రూప్ 3 లో స్టేట్ టాపర్ గా సమస్థాన్ పాపన్నపేట ఆనిముత్యం గా అర్జున్ రెడ్డి నిలిచారు. పలువురు ప్రముఖులు అర్జున్ రెడ్డి ని అభినందించారు. అర్జున్ కు, తండ్రి నరేందర్ రెడ్డి లకు స్వీట్స్ తినిపించి ప్రత్యేకంగాఅభినందించారు. స్టేట్ టాపర్ గా నిలిచిన అర్జున్ రెడ్డి తనఅనుకున్న లక్ష్యాన్ని సాధించాలని,ప్రభుత్వ అధికారిగా మంచి సేవలందించాలని ప్రెస్ క్లబ్ నాయకులు ఆకాక్షించారు. స్టేట్ టాపర్ గా అర్జున్ రెడ్డి విజయదుందుబి మ్రోగించి సత్తా చాటడం సమస్థాన్ పాపన్నపేట కు ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా సమన్వయ కమిటీ బాధ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు పి సుమన్, పాపన్నపేట మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బట్టు మోహన్ రాజ్, ప్రధాన కార్యదర్శి ఆకుల భాస్కర్, కోశాధికారి కే సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు బి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ప్రసాద్, అంతు శ్రీను,

రిటైర్డ్ మండల విద్యాధికారి కే మహేందర్ రెడ్డి, మల్లంపేట మాజీ సర్పంచ్ పట్లోళ్ల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి కళ్యాణమహొత్సవ లగ్నపత్రికను అందజేత



అక్షరవిజేత,గణపురం:

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఏప్రిల్ 6 ఆదివారం జరగబోయే శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ్ మహొత్సవ లగ్న పత్రికను వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధనకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అదేవిధంగా గణపురం వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ అనగాని నరహరి ఆలయ అభివృద్ధి కొరకు 5116 రూపాయలను ఆలయ అధ్యక్షులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండ

### సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి





అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట కాశిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన సిసి రోడ్ల పనులను సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమూకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృద్ధి పనులకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. గ్రామస్తులు గ్రామంలో సిసి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేష్ గౌడ్, తమ దృష్టికి తీసుకురావడంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. సీసీ రోడ్ల ను నాణ్యతగా వేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, దామరకుంట గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు, సింగం వెంకటేశం, నారాయణరెడ్డి, సుగుణాకర్ రెడ్డి బాబి, కిష్టయ్య, ప్రభాకర్,సత్యనారాయణ, బాల్ సింగ్,జితు, జైపాల్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు దేవాలయంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ పూజలు



అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.



## మాలలకు ఉద్యోగాలు.. మాదిగలకు నిరసనలా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ చేపట్టిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. వీహెచ్ పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీఎస్) జిల్లా కమిటీ నాయకులు సంఘీభావం తెలిపి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణలో సమస్త ప్రజలు??కులాలు హోలీ పండుగ సంబరాల్లో ఉంటే మాదిగ జాతి మాత్రమే తమ హక్కుల కోసం నిరసనలు,ఉద్యమాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఒకవైపు మాలలు ఉద్యోగాలు సాధిస్తూ పండగ జరుపుకుంటుంటే,మరోవైపు మాదిగలు అవే ఉద్యోగాల కోసం నిరసనలు తెలుపుతున్నారని, మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మాదిగలు కోరుకునే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బిల్లు పెట్టకుండా తాత్సారం చేస్తే మాదిగల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపెడుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ దీక్షకు జర్నలిస్టులు రామకృష్ణ,దశరథ్ సంఘీభావం తెలిపారు. దీక్షలో ఎమ్మార్పీఎస్,జిల్లా ఉపాధ్యక్షుడు రొడ్డ ప్రవీణ్ మాదిగ,ఎంఎంఎస్,జాతీయ నాయకురాలు సత్తెక్క,జిల్లా నాయకురాలు స్వప్న మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు మహేశ్ మాదిగ, వీహెచ్ పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం,జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,నాయకులు ప్రశాంత్,పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

### 364 మంది విద్యార్థుల గైర్హాజర్
### తొమ్మిది మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జువాలజీ, హిస్టరీ, మ్యాథ్స్-2బి పరీక్ష పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 14,472 మంది విద్యార్థులకు గాను 14,108 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 364 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారన్నారు. మొత్తం 97.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. శనివారం పలు కళాశాలల్లో చీటీలు రాస్తూ కాపీయింగ్ చేస్తున్న తొమ్మిది మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీసు కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. బోధన్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఏడుగురు విద్యార్థులు,నందిపేట్ మోడల్ జూనియర్ కళాశాల లో ఇద్దరు విద్యార్థులు చీటీలు రాస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 51 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.

## సీపీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్నా డ్రగ్స్,గంజాయి,మారకద్రవ్యల పైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు. మాదకద్రవ్యల పైన పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్,ఆటో,బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలకు రక్షణగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య,ఫుట్ పాత్ కబ్జాలు,అక్రమ భూ కబ్జాలపై ప్రతేక ద్రుష్టి పెట్టాలని కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి అండ్ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యేగా తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### ఎమ్మెల్సీ యాదవరెడ్డి

అక్షర విజేత గజ్వేల్:

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనగల, పొద్దుతిరుగు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్లో దళారులను నా మీ మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. కాగా గతంలో ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తామని చెప్పి రైతులకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటవెంట రైతుల ఖాతాలో జమ చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశం గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సెక్రటరీ జాన్ వెస్లీ సూపర్వైజర్ మహిపాల్ , ఏడిఏ బాబు నాయక్, ఏఈఓ,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## 250 గ్రాముల గంజాయి పట్టివేత



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:

నగరంలోని 3వ టౌన్ పరిధిలో గంజాయి అమ్ముతున్నవారిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. నగరంలోని ఎన్జీఓస్ కాలనీలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచరం మేరకు మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో దాడి చేసి నిర్మల్ జిల్లా గాజుల నర్సాపూర్ కు చెందిన కోడె సంపత్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 230 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నాందేడ్ నుంచి తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గుండ్లపల్లిఎస్సీ కాలనీలోమంచినీటి సమస్య తీర్చాలని ఖాళీ బిందెలతో నిరసన! పట్టించుకోని అధికారులు!!



అక్షర విజేత శివంపేట.

శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు రాక కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం కాలనీ ప్రజలు, మహిళలు గ్రామంలో ఖాళీ బిందెలు, డ్రమ్ములు పెట్టి ప్రభుత్వానికి, అధికారుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ.. తమ కాలనీకి వచ్చే మిషన్ భగీరథ పైపులైన్ చెడిపోయి నీళ్లు రాక రెండేళ్లు అవుతుందన్నారు.సంవత్సరాలుగా తమకు నల్లాల నీళ్లు రాక పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఎస్సీ వాడపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టు తిరిగి తమ చెప్పులు అరిగిపోయాయని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి మూడు రోజులకోసారి ట్యాంకర్ ద్వారా నీళ్లు పంపుతున్నారని, కేవలం ఒక ఇంటికి రెండు డ్రమ్ములు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. రెండు డ్రమ్ములతో మూడు రోజులు ఎలా గడుపాలని ప్రశ్నిస్తున్నారు.

నీరు సరిపోక పంటపొలాల వద్ద బోర్ల నుంచి తెచ్చుకుందామంటే తమ పంటలకే నీరు సరిపోవడం లేదంటూ రైతులు నీళ్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయానికి ఖాళీ బిందెలతో వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# 300 మంది భక్తులు భక్తితో కోటి తలంబ్రాల దీక్ష

**దుబ్బాక బాలాజీ దేవాలయంలో మారు మ్రోగిన రామనామం**
**గ్రామ,గ్రామాన నిర్వహిస్తున్న రామకోటి సంస్థ**
**రామకోటి రామరాజు చేస్తున్న కృషికి సన్మానం**





అక్షర విజేత గజ్వేల్:

రామ నామమే ప్రాణమని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి,పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజు దుబ్బాకలోని శ్రీ బాలాజీ దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 300 మందికీ పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు కి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు భక్తులు రామకోటి రామరాజును ఆలయం వారు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీరుడి బిక్షపతి కుటుంబానికి నేనున్నాను అని భరోసా కల్పించి పదివేలు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామానికి చెందిన నీరుడి బిక్షపతి అనారోగ్యం తో మృతి చెందాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని భరోసా కల్పించి సొంత నిధుల నుండి 10,000 వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు ఆ కుటుంబానికిఅందజేశారు. ఈ కార్యక్రమంలో పత్రాల ప్రశాంత్ గౌడ్, పెంట గౌడ్,, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్,మెట్టు బాబు,చాకలి రవి, మంద అశోక్, కుమ్మరి ఆంజనేయులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ల పరిధిలో వదిలివేయబడిన గుర్తు తెలియని 148 వాహనాలకు వేలం

జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో వదిలివేయబడిన గుర్తు తెలియని 148 వాహనాలకు వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో సేకరించిన వాహనాలను వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక వారం లోపు తమ వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చునని తెలిపారు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో ఈనెల 26న బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.మరింత సమాచారం కోసం వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు సెల్ నంబర్ 8712670012ను సంప్రదించాలని సూచించారు. ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్(%ఖీుఎవఎశీశీని, ఞ, ఔశ్ట్రఖ్యిఖజూజూ%) మీడియాలో సైతం అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న షబ్బీర్ ఆలీ



[illegible]

నగరంలోని ఖిల్లా రోడ్ లో గల ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్లో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యలో శనివారం రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. అంతకు ముందు నిజామాబాద్ పట్టణంలోని పలు ఈద్గాలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సందర్శించారు. రంజాన్ పండుగ వస్తున్న సందర్భంగా ఈద్గాల వద్ద వసతులను, అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలోని జదీద్ ఈద్గా, మదీనా ఈద్గా, ఐలే హదీస్ ఈద్గా, లను సందర్శించినట్లు తెలిపారు. మదినా ఈద్గా అభివృద్ధికి బోర్ మోటర్ అక్కడి స్థలాన్ని చదును చేయడానికి 300 ట్రిప్పుల మొరం వేయించడానికి సూచించినట్లు తెలిపారు. పండుగ రోజు తాగునీరు, అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలాంటి అవకతవకలు జరగకుండా పనులన్నీ సమయానికి సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగను అందరూ కలిసి సామరస్య పూర్వకంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ తాహెర్, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జావిద్ అక్రం, హరోన్ ఖాన్ తదితరులు ఉన్నారు.





## ముండ్రాతి రామమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీసీ రాష్ట్ర నాయకులు! బండారి గంగాధర్ !!





అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముండ్రాతి రామమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రముఖ సంఘ సేవకులు ,బండారి గంగాధర్ రామమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు అనంతరంవారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి తన సొంత డబ్బులు 5000 రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాతోని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుల్లయ్య గారి కిష్టయ్య , బండారి ముత్యాలు , బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు , బి జి ఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, బండారి శ్రీకాంత్ ,డప్పు నర్సింహులు , ఆంధ్ర వెంకటేష్ , ముండ్రాతి అశోక్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుడి బిక్షపతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్! చింతల వెంకట్ రామ్ రెడ్డి!!



అక్షర విజేత శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పోతుల బొగుడ గ్రామానికి చెందిన నిరుడి బిక్షపతి నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజా నాయకులు శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి  కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా 5,000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో షేర్వయ విశ్వనాథం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ బిక్షపతి, దప్పు నర్సింలు ,బాలరాజు ,ఆగమయ్య, చాపల దుర్గయ్య ,మంద దశరథ, మంద నర్సింలు, కుష%శీ% ,నిరుడి కిష్టయ్య ,పందుల వెంకటేశం ,బాల నరసింహులు ,కుమ్మరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలను సందర్శించిన షబ్బీర్ అలీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ పట్టణంలోని పలు ఈద్గాలను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం సందర్శించారు. రంజాన్ పండుగ వస్తున్న సందర్భంగా ఈద్గాల వద్ద వసతులను,అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలోని జదీద్ ఈద్గా,మదీనా ఈద్గా,ఐలే హదీస్ ఈద్గాలను సందర్శించినట్లు తెలిపారు. మదినా ఈద్గా అభివృద్ధికి బోర్ మోటర్ అక్కడి స్థలాన్ని చదును చేయడానికి ,ట్రిప్పుల మొరం వేయించడానికి సూచించినట్లు తెలిపారు. పండుగ రోజు తాగునీరు,అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలాంటి అవకతవకలు జరగకుండా పనులన్నీ సమయానికి సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు.

## చండీ చిన్న గొట్టిముక్ల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఆధారిత అభ్యాసన కార్యక్రమం ప్రారంభించిన మండల విద్యాధికారి బుచ్చా నాయక్!!



అక్షర విజేత ,శివంపేట.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఆధారిత బోధనా అభ్యసన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి బుచ్చ నాయక్ ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలకు కంప్యూటర్ ద్వారా కృత్యాల ద్వారా ఎఫ్ ఎల్ ఎన్ పాఠాలు నేర్పించడం జరుగుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ , ఇందుమతి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప మేడం ప్రధానోపాధ్యాయులు సురేష్, దయానంద రెడ్డి, నారాయణరావు, జీవరత్నం, అరుణ మేడం, సంతోష్ కుమార్, గౌరీ శంకర శర్మ, నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ నరేందర్, పాపాయి చారి ,ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నారాయణ గౌడ్, రాజేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వరమ్మ ,స్వాతి, సి ఆర్ పి దాసు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అందని ద్రాక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మార్చుకోవాలి బత్తుల



అక్షర విజేత బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రాంతంలో

ఉపాధి పని ప్రదేశంలో సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.

ఉపాధి కార్మికులకు కనీసానికి రోజువారి కూలీ 600 ఇవ్వాలని కానీ ప్రభుత్వం నిర్మించిన 300 రూపాయలు కూడా ఇవ్వట్లేదని 150 నుండి 200 వరకే పడుతున్నాయని.

ఆ ప్రాంతంలో మంచినీళ్లు సహకారం గాని టెంట్లు మెడికల్ కిట్టు ఆటో చార్జీలు ఎటువంటి సహకారాన్ని ప్రభుత్వం అధికారులు అందించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలో కి

వచ్చిన దగ్గరనుండి ఉపాధి పని రోజు రోజు దిగజారుస్తుందని బడ్జెట్లో డబ్బులు కేటాయించట్లేదని.

కనీసంనికి రెండు లక్షల 50 వేల కోట్లు ఉపాధి పనికి కేటాయించాలని.

కానీ మోడీ ప్రభుత్వం 86000 కోట్లు కేటాయించి ఆ డబ్బుల్లో 2024న ఉపాధి కార్మికులకు 25 వేల కోట్లు ప్రభుత్వం అప్పు ఉందని 86 వేల కోట్లల్లో 25 వేల కోట్లు తీసేస్తే 61,000 కోట్లు మాత్రమే 2025

26లో కి కేటాయించిన బడ్జెట్ అని అన్నారు యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు జాతీయ గ్రామీణ ఉపాధి పనికి మంచినీళ్ల సహకారం టెంట్లు గడ్డ పలుగు  తట్టలు ఆటో చార్జీలు వాటితో పాటు పనిచేసిన డబ్బులు వారంలో ఎంత పడ్డాయి అనేదానికి

ప్లే సెల్పులు ఇచ్చేవారని కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వాటిని రద్దుచేసి కనీసానికి మంచినీళ్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎటువంటి సహకారం అందించకుండా ఉపాధి కార్మికుల్ని ఎండలో గొంతు ఎండిపోయే విధంగా చేస్తున్న అధికారులు.

అంతేకాదు. ఈ పనిని పూర్తిగా తగ్గించాలని పని లేకుండా చేయాలని. కేంద్ర ప్రభుత్వం పూనుకున్నది ఈ కుట్రని ఉపాధి కార్మికులు సేదించాలని పనిని కాపాడుకోవాలని

బడ్జెట్లో కేటాయించకుండా పని భారాన్ని పెంచి రోజుకి రెండు ఫోటోలు పేరుతోటి ఉపాధి కార్మికుల్ని ఎర్రటి ఎండలో 12 గంటల పాటు ఉంటున్నారని కొలతలు పేరు డబ్బులు పడకుండా అన్యాయంగా వరిస్తున్నారని ఈ పని వచ్చిన విధానమేంటి వీరు చేపిస్తున్న విధానం ఏంటి పని అన్న చూపియండి తిండి అన్న  పెట్టండి అనే విధంగా వచ్చిన పనికి ఈ రకమైన తూట్లు పొడుస్తున్నారు. ఈ పనికి ఉపాధి కార్మికులను దూరం చేస్తున్నారు

ఈ చట్టం రద్దు అవుతే  ప్రజలు తిరుగుబాటు చేస్తారని భయంతో

వారంతట వారే పని మానేయాలని అనేకమైన ప్రయత్నాలు ఉపాధి కార్మికుల పైన వేసి రుద్దుతున్నారు. అఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వీరమ్మ విజయలక్ష్మి రమణ లక్ష్మణ్ రాందాస్ ధనలక్ష్మి ప్రసన్న పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా బిఆర్ఎస్వి నాయకులపై చర్యలు తీసుకోవాలి

ఎన్ ఎస్ యు ఐ నాయకుల డిమాండ్




అక్షర విజేత దమ్మపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తమపేట మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ వేస్తూ, పిచ్చి కుక్కలతో పోలుస్తూ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో బిఆర్ఎస్ వీ నాయకులు తెలిపిన నిరసనకు అశ్వారావుపేట ఎన్ ఎస్ యు ఐ నాయకుల సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలను మార్ఫింగ్ చేసి నిరసన తెలిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు నాగభూషణ్ ఆధ్వర్యంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కు ఫిర్యాదు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేస్తే వహించబోమని హెచ్చరించారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి  అసెంబ్లీ స్పీకర్ పై అగౌరవంగా మాట్లాడినందుకే స్పీకర్ సస్పెండ్ చేశారని విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నశెట్టి సురేష్.వినయ్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా మన్యవార్ కాన్సీరామ్ 91వ జన్మదిన వేడుకలు



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

బి ఎస్ పి జాతీయ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్  కాన్సీరం సాహెబ్ 91వ పుట్టిన రోజును బీఎస్పీ మక్తల్ మండలం అధ్యక్షులు బి పరుశురాం  ఆధ్వర్యంలో పస్పుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. నా ప్రజలు ఈ దేశంలో పాలిథులుగా కాక పాలకులుగా ఉండాలి. నా జీవనం- మరణం పూలే - అంబేద్కర్ ఉద్యమానికి అంకితం అని బీఎస్పీ మక్తల్ మండలం అధ్యక్షులు పరశురామ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమ్ సేనా సేవా సమితి బి ఎస్ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందిపల్ యాంకే నాగేశ్వర్ మాట్లాడుతూ...ఎవరి ఆత్మ గౌరవాలు చనిపోయిందో  బానిసలు, అందుకే ఆత్మ గౌరవం ఉన్న ప్రజలు మాత్రమే పోరాటం నిర్వచనాన్ని అర్థం చేసుకుంటారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పస్పుల గ్రామ ప్రజలు మాజీ ఉప సర్పంచ్ లింగప్పా %ు%. నరేష్,%దీ%. నాగేష్, ఆటో చిన్న, . నవీన్, సుధాకర్ రెడ్డి, దీ. రాము, %ఖ%. నర్సింలు, నరేష్, %ఖ%. రాజు,. రాజు,%ణ% నరేష్, %దీ%. వెంకటప్ప, %ు%. రంగప్ప, %ఖ%. పరశు రామ్,%ఖ%. నవీన్, %ణ%. విజయ్ కుమార్, సోలాపురం నరేష్,%ఖ%. లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి ఆలయ వర్గాల పర్యవేక్షణ కరువైంది

అక్షర విజేత, కొమురవెల్లి:

సిద్దిపేట జిల్లా గల ప్రముఖ పుణ్యక్షేత్రం, కొమరవెల్లి లో ఆలయ వర్గాల పర్యవేక్షణ కరువైంది, హుండీలో భక్తులు వేసే కానుకలు విషయంలో ఆలయ సిబ్బంది డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, ఆలయంలోని అర్థమండపం, ముఖమండపం, హుండీలు ఆలయ సిబ్బంది కనుసైనల్లో ఉండగా మిగతా హుండీల మీద పర్యవేక్షణ కరువైందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, గంగిరేణి చెట్టు ప్రాంగణంలో హుండీ ఎవరు పట్టించుకోకపోవడం చర్చనీయంగా మారింది. గంగ రేణు చెట్టు ప్రాంగణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి దర్జాగా వివిఐపి క్యూలైన్ ప్రారంభ ప్రదేశంలో ఒడిబియ్యం, హుండీ లో నగదు అపకరించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. ఈ ప్రాంతమంతా భక్తుల సందడితో ఉన్నప్పటికీ ఇతడు హుండీల నుంచి డబ్బును తీసేందుకు ప్రయత్నిస్తుండగా ఈ దృశ్యాల ను ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇలాంటి ఘటన ఆలయ సిబ్బంది, పోలీసు పనితీరు పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# 3 నెలలుగా జీతాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్ల అవస్థలు

**అక్షర విజేత, రాయికల్:**



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.గత మూడు నెలల నుండి జీతాలు అందకపోవడంతో ముప్పుతిప్పలు పడుతూ శనివారం రాయికల్ మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు గడప,గడప తిరుగుతూ బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలను పోషించలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నిత్యం గ్రామాలలో కూలీలకు పనులపై అవగాహన కల్పిస్తూ పని ప్రదేశంలో కూలీలకు కొలతలు ఇస్తూ మస్టర్లలో పనులకు హాజరైన కూలీల హాజరు వేస్తూ,ఆన్లైన్ లో హాజరు పంపిస్తున్నామని,అయినా మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని వర్గాలకు సంబంధించిన ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇస్తున్న ప్రభుత్వం నిత్యం గ్రామాలలో కూలీలకు పనులు కల్పిస్తూ కూలీల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్న తమకు ఎందుకు జీతాలు నెలనెలా ఇవ్వడం లేదని మనోవేదన చెందుతున్నారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు జీతాలు ఇచ్చి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు.నెలనెలా జీతాలు ఇవ్వకపోవడం వల్ల పిల్లల బడి ఫీజులు చెల్లించక,నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి డబ్బులు లేక ఇల్లు గడవటం కూడా చాలా కష్టంగా ఉందని,ప్రభుత్వం మా పరిస్థితిని గమనించి తొందరగా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధిహామీ పథకంలో అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న తమకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందపరిచిన విధంగా పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి తమను ఆదుకోవాలని,పెండింగ్ లో ఉన్న జీతాలు తొందరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు భూక్య తిరుపతి,కనికరపు లక్ష్మణ్, మహమ్మద్ నషీర్,మామిడిపెల్లి మహేష్, నర్సయ్య,మల్లేశం,లక్ష్మణ్, ఇందూరి తిరుపతి,శ్రీనివాస్,తిరుపతి,రాజేందర్, శ్రీనివాస్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**అక్షర విజేత జనగామ ప్రతినిధి:**



స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గం ఆదివారం రోజున మధ్యాహ్నం 12:00గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 800కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబొత్సవాలు చేసి అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.కావున ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రైతులు, యువకులు, నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు

# ఘట్కేసర్‌లో ఘనంగా బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలు.



**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో**

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 91వ జయంతి సందర్భంగా శనివారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గ్యార గోవర్ధన్ ఆధ్వర్యంలో కాన్సిరాం జయంతి వేడుకలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొని ఆ మహనీయునికి పూల మాలలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హన్మంతాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్లేట్లు, వాటర్ బాటిల్స్ వితరణ





**అక్షరవిజేత జనగామ ప్రతినిధి:**

లయన్స్ క్లబ్ డైమండ్స్ ఆధ్వర్యంలో హన్మంతాపూర్ లోని ప్రాథమిక పాఠశాల 50 మంది ప్రాథమిక, అంగన్వాడి విద్యార్థులకు పదివేల విలువచేసే మీల్స్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అవసరార్థులకు సహాయం అందించడంలో ముందుంటుందని, క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్ల సంతోష్ నాన్నగారి పుణ్యతిథి మరియు క్లబ్ సభ్యులు బజ్జూరి శ్రీధర్ జన్మదినం సందర్భంగా వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం అభినందనీయం అని, బంధుమిత్రులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి 100 మంది పేద విద్యార్థులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి తక్కువేం కాదని అన్నారు. ఈ సందర్భంగా దాతలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ గుడిశాల శివరామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగరాజు, కోశాధికారి పర్శ సిద్దయ్య,నాగమల్ల సంతోష్, బజ్జూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గుర్రాల కరుణాకర్ రెడ్డి అంగన్వాడీ టీచర్స్ మమతా సంధ్య ఆయాలు అనిత,స్వప్న ,ఐలమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించనున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

## - ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**అక్షర విజేత భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం 15 మార్చ్ 25. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈనెల 17 మరియు 18 వ తేదీలలో సోమవారం, మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ, అశ్వరావుపేట మండలాల్లో పర్యటిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం నాడు ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకొని, చంద్రుగొండ మండలంలోని సీతయిగూడెం ప్రాజెక్టు సందర్శించిన అనంతరం చంద్రుకుంట గ్రామంలోని గిరిజనులకు సంబంధించిన పోడు పట్టా భూములను పరిశీలించి గిరిజన రైతులతో సమావేశం అవుతారని, సాయంత్రం పెద్దవాగు ప్రాజెక్ట్ సందర్శించి, అశ్వరావుపేటలో రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు 18వ తేదీ ఉదయం పండు వారి గూడెం, గాండ్లగూడెం, కావడి గుండాల గ్రామాలలోని వివిధ గిరిజన సంఘాల నాయకులతో సమావేశం అనంతరం గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శిస్తారని ఆయన తెలుపుతూ, సంబంధిత తాసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, ఐటిడిఏ అధికారులు తప్పనిసరిగా ఈ పర్యటనలో పాల్గొని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పట్టణ ప్రజల త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలి

## ప్లాట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్) రుసుము సకాలంలో చెల్లిస్తే 25 రాయితీ

**అక్షర విజేత, రాయికల్:**







రాయికల్ పట్టణ ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్%డ% రాయికల్ మున్సిపల్ ప్రత్యేక అధికారిని బి.ఎస్. లత అన్నారు. రాయికల్ పురపాలకసంఘం కార్యాలయంలో ప్లాట్ల క్రమ బద్దీకరణ రుసుము వసూళ్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్. ఆర్ .ఎస్ .రుసుము చెల్లించని వారితో మాట్లాడి మార్చి 31 తేదీలోగా 25% రాయితీతో చెల్లించాలని తెలిపారు. అలాగే ఇంటి పన్ను చెల్లించని బకాయిదారుల ఇళ్లకు వెళ్లి మార్చి 31 2025 తారీకు లోపల చెల్లించాలని ఇంటి యజమానులకు సూచించారు. ఎండాకాలం దృష్ట్యా నగర ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారణ, నీటిసమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాయికల్ మండల తహసిల్దార్ ఎం.డి ఖయ్యూం, పురపాలక కమిషనర్ మనోహర్ గౌడ్, మేనేజర్ వెంకటి, ఏ.ఈ సి.వి. ప్రసాద్, టి.పి.ఓ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25 తగింపుతో భూమి క్రమబద్ధీకరణ పథకం (ల్యాండ్ రెగ్యులర్ స్కీమ్) మార్చి 31 వరకే అవకాశం

**- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావళి జంగయ్య యాదవ్.**

**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో**



ఘట్కేసర్ మునిసిపల్ పట్టణ ప్రజలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ తెలియజేయు ముఖ్య విషయం..!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25% తగింపు (ల్యాండ్ రెగ్యులర్ స్కీమ్) కల్పిస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కింద ప్రవేశ పెట్టిన ఈ పథకం ఓపెన్ ప్లాట్ ఉన్న ప్రతి ఒక్కరు మార్చి 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ మున్సిపల్ కార్యాలయంలో కట్టుకోవాలని ఇందుకోసం ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేసిన 25% రాయితీ పట్టణ ప్రజలను గొప్ప అవకాశం కల్పిస్తునందుకు ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలు అదేవిధంగా విలీనం అయినా గ్రామాలలో కాళీ స్థలం (ఓపెన్ ప్లాట్) ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు తెలియజేశారు.



# చిరంజీవికి అరుదైన గౌరవం

- యుకె ప్రభుత్వ జీవితకాల సాఫల్య పురస్కారం
- మెగాస్టార్‌కు అంతర్జాతీయ అవార్డు'జీవిత సాఫల్య పురస్కారం' ప్రకటించిన బ్రిడ్జ్ ఇండియా
- 40 ఏళ్ల సినీరంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా..
- లండన్ పార్లమెంట్ లో చిరంజీవికి సత్కారం
- 19వ తేదిన హౌస్ ఆఫ్ కామన్స్ లోఅవార్డు ప్రదానోత్సవం

హైదరాబాద్

ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం లభించింది. నాలుగు దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు నవేందు మిశ్రా మెగా స్టార్ చిరంజీవి ని ఈ నెల 19న సన్మానించను న్నారు. లండన్ లోని హౌస్ ఆఫ్ కామన్స్ లో జరిగే ఈ కార్యక్రమానికి సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇక సినిమా, ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనుంది బ్రిడ్జ్ ఇండియా సంస్థ. ఈ అవార్డును అందుకునేందుకు చిరంజీవి ఈ నెల 18న లండన్ కు బయలుదేరి వెళ్లనున్నారు..




# కోర్ట్ బాక్సాఫీస్ షేక్

తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోలుగా ఉంటూ నిర్మాతగా సక్సెస్ అయ్యే వారి సంఖ్య చాలా తక్కువ. కానీ అలాంటి నటుల్లో నాని ప్రత్యేకమైన స్థానం సంపాదించుకు న్నాడు. ఇప్పుడు ఆయన నిర్మాతగా వ్యవహరించిన కోర్ట్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని స్థాయిలో దూసుకెళ్తోంది. ప్రీమియర్స్, అలాగే డే 1 కలిపి రూ.8.10 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించి ఇండస్ట్రీలో అందరికి ఆశ్చర్యాన్ని కలిగించింది. కంటెంట్‌కు పెద్దపీట వేసి తెరకెక్కించిన ఈ సినిమా మొదటి రోజే ఈ స్థాయి కలెక్షన్లు రాబట్టడం విశేషం. సినిమాలో ప్రియదర్శి, హర్ష రోషన్, శ్రీదేవి, శివాజీ కీలకపా త్రల్లో నటించగా, వారి పెర్ఫార్మెన్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తు న్నాయి. సినిమా బుకింగ్స్ విషయానికి వస్తే, కోర్ట్ 24 గంటల్లో 1.21 లక్షల టికెట్లు అమ్ముడుపోయాయి. బుక్ మై షోలో టాప్ ట్రెండింగ్ మూవీగా నిలిచింది. ఈ స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోవడం అంటే మాటలు కాదు. రెండో రోజు, మూడో రోజు బుకింగ్స్ ఇప్పటికే హౌస్‌ఫుల్‌కు దగ్గరగా ఉన్నాయి. ప్రీమియర్స్‌తో మొదటి రోజే సాలిడ్ కలెక్షన్లు వచ్చిన ఈ సినిమా, మౌత్ టాక్ బలంగా ఉండటంతో మరింత లాంగ్ రన్ కోసం రెడీ అవుతోంది.

# రెండేళ్ల తరువాత అక్కినేని ఫ్యాన్స్‌కు పూనకాలే



అఖిల్ అక్కినేని హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'ఏజెంట్' సినిమా ఏప్రిల్ 28, 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పలు దఫాలుగా వాయిదా పడ్డ ఏజెంట్ సినిమా కోసం అప్పుడు అక్కినేని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అనగానే ఒకింత ఆసక్తిని కనబర్చారు. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. సినిమాకు మినిమం వసూళ్లు నమోదు కాలేదు. అంతే కాకుండా సినిమాను ఓటీటీలో చూద్దానికి ఎదురు చూస్తున్న అక్కినేని ఫ్యాన్స్‌కి నిరుత్సాహం, అసహనం కలిగే విధంగా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వచ్చింది. సాధారణంగా థియేట్రికల్ రిలీజ్ తర్వాత నాలుగు వారాల్లో ఓటీటీ స్ట్రీమింగ్ అవుతున్నాయి. ఏజెంట్ సినిమాను సైతం వెంటనే స్ట్రీమింగ్ చేయాలని భావించారు. ప్రముఖ ఓటీటీ సోనీ లివ్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను కొనుగోలు చేసింది. దాదాపు రెండేళ్ల ఎదురుచూపులకు తెర పడింది. బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయిన ఏజెంట్ ఓటీటీ స్ట్రీమింగ్‌కి వచ్చింది.



# అనన్య అందాలు కుర్రాళ్లు ఫిదా..

Ananya Nagalla

పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ముద్దుగుమ్మ అనన్య నాగళ్ళ.. ఇటీవల హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ హిట్ సినిమాల్లో నటిస్తుంది. హీరోయిన్ గా బాగా సక్సెస్ అయిన అనన్య నాగళ్ల వరుస సినిమాలతో సక్సెస్ టాక్ ను సొంతం చేసు కుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈమె వరుస ఫోటో షూట్ లను చేస్తుంది. తాజాగా చీరలో అందమైన ఫోటోలను షేర్ చేసింది. యెల్లో శారీలో నడుము ఒంపు సోంపులతో వయ్యారాలు ఒలకబో స్తుంది.. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి..




# సంప్రదాయంగా సంయుక్త

ప్రముఖ మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ గురించి పరిచ యాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2016లో 'పాప్ కార్న్' అనే మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. తెలుగు, తమిళ్, కన్నడ భాషా చిత్రాలలో నటించి ఆకట్టుకుంది. ఇక 2018లో కలరి అనే సినిమాతో తమిళ్ సినీ ఇండస్ట్రికి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తెలుగులో కళ్యాణ్ రామ్ నటించిన బింబిసారా సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాల్సింది. కానీ కొద్దిగా ఆలస్యం కారణంగా 2022లో విడుదలైన భీమ్లా నాయక్ సినిమా ద్వారానే ఇండస్ట్రీకి తొలి పరిచయమైంది. ఇక ప్రస్తుతం స్వయంభు అనే సినిమాలో నటిస్తోంది. ఇక అలాగే శర్వ 37 మూవీలో కూడా ఛాన్స్ దక్కించుకున్న సంయుక్త.. బిఎస్ఎస్ 12 మూవీలో కూడా అవకాశం దక్కించుకుంది. ఇక ఇప్పుడు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా గ్రీన్ కలర్ చీరలో అందాలు చూపిస్తూ యువతకు నిద్ర లేకుండా చేసింది. తన అందాలను కప్పేసిందని చెప్పవచ్చు. ఇక ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారు తున్నాయి.

# శ్రీలీల ఔదార్యం



మనిషే కాదు.. శ్రీలీల మనసు కూడా బంగారమే. రెండేళ్ల క్రితం దివ్యాంగులైన ఇద్దరు పిల్లల్ని అనాథాశ్రమం నుంచి దత్తత తీసుకున్నదట శ్రీలీల. వారి భవిష్యత్తుకు అండగా నిలవ డమే కాక, వారి ప్రతి విషయాన్నీ దగ్గరుండి మరీ చూసుకుంటున్న దట. గురు, శోభిత ఆ పిల్లల పేర్లు. స్టార్‌డమ్ కారణంగా శ్రీలీల వ్యక్తిగత విషయాలను తెలుసుకోడానికి అభిమానులు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో ఈ విషయం వెలుగు చూసింది. నితిన్‌కి జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా ఈ నెల 28న విడుదల కానుంది. అలాగే.. హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఓ బాలీవుడ్ సినిమాలో నటించనున్నది శ్రీలీల. అనురాగ్ బసు దర్శకత్వంలో భూషణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ చిత్రం.. 'ఆషికీ 3' అని బాలీవుడ్‌లో కథనాలు వెలువడుతు న్నాయి. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన అయితే రాలేదు.



# మ్యాస్ట్రో అర్ధశతాబ్దపు సంగీత ప్రయాణ వేడుక

## సంగీత స్రష్ట ఇళయరాజా స్వరప్రయాణానికి 50ఏండ్లు

సంగీత స్రష్ట ఇళయరాజా స్వర ప్రయాణానికి 50ఏండ్లు నిండాయి. ఈ సందర్భంగా మ్యూజిక్ మ్యాస్ట్రో 50ఏండ్ల స్వరప్రయాణ వేడుకను అధికారికంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తమిళనాడు ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలోనే లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన ఇళయరాజాను తమిళనాడు సీఎం స్టాలెన్ స్వయంగా కలిసి ఈ విషయాన్ని వెల్లడించారు. తదనం తరం ఆయన తన ఎక్స్ (ట్విటర్)లో ఇందుకు సంబంధిం చిన వీడియోను పోస్ట్ చేశారు. ఇళయరాజా అర్ధశతాబ్దపు సంగీత ప్రయాణ వేడుకలో అభిమానులంతా భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అందరి వేడుకగా ఆయన అభివర్ణించారు. ఇదిలావుంటే.. తన 'సింఫొని' కార్య క్రమాన్ని నిర్వహించడానికి 13 దేశాలతో ఒప్పందం కుదిరి నట్టు ఇళయరాజా తెలియజేశారు. మార్చి 9న లండన్‌లో ఆయన 'సింఫొని' కార్యక్రమం వైభవంగా జరిగింది. త్వరలో దుబాయ్, ప్యారిస్ తదితర చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఇళయరాజా తెలిపారు. తన 'సింఫొని' కార్యక్రమాన్ని దయచేసి ఎవ్వరూ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, తనను అభిమానించేవారు ప్రత్యక్షంగా తన 'సింఫొని' సంగీతాన్ని వినాలని ఇళయరాజా విజ్ఞప్తి చేశారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com